మహబూబాబాద్ రూరల్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్

కురవి: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

డోర్నకల్: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్

వీరనారి చాకలి ఐలమ్మ

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: శ్రమ దోపిడీకి ఎదురొడ్డి పోరాటం చేసిన వీర నారి చాకలి ఐలమ్మ అని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పేదల పక్షాన, నిజాం నవాబుకు వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో ఐలమ్మ జయంతి సందర్భంగా పలువురు లైబ్రేరియన్లు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కురవి మండలం మోద్గులగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నూరు వెంకన్న ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేసముద్రం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. విద్యార్థులు, పలువురు నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమిషనర్ నరేశ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బయ్యారం మండలం గంధంపల్లిలో చాకలి ఐలమ్మ జయంతిని రజక సంఘం ఉపాధ్యక్షుడు సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి అధ్యక్షుడు ఉపేందర్ పూలమాల వేయగా, పలు పార్టీలు, కుల సంఘాల నాయకులు ప్రవీణ్‌నాయక్, ఐలయ్య, నాగేశ్వరావు, వినయ్ నివాళులర్పించారు. గార్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ జయంతిని మండలకేంద్రంతోపాటు చిన్నముప్పారంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఇనుగుర్తి గ్రామ రజక సంఘం అధ్యక్షుడు కొలిపాక నారాయణతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొర్రూరు తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి తహసీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్య, ఆర్ ఐ బషీర్, ఏఎస్‌వో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు. నెల్లికుదురు మండలంలోని తహసీల్ కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేర్వేరుగా ఐలమ్మ జయంతిని నిర్వహించారు. తహసీల్దార్ రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సింహులపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి తహసీల్దార్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంపీడీవో వివేక్‌రామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నగూడూరు మండలకేంద్రంలో తెలంగాణ ఎస్సీ సాధన సమితి, రజక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బయ్యారం: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న రజక సంఘం నాయకులు


నర్సింహులపేట: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్

తొర్రూరు: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్

పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య

కురవి, సెప్టెంబర్ 26 : సమాజంలో పేదరికం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య అన్నారు. గురువారం కురవి మండలం రాజోలులో గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం, నిత్యావసర సరుకుల ధరలు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆకుల రాజు, కురవి మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, షేక్ మల్సూర్, వెంకన్న, సుధాకర్, గొల్లపల్లి కృష్ణ, మనోహర్, వెంకన్న, మల్లయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, సత్యం, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

కొత్తగూడ– నర్సంపేట ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న గాజువాగు

పొంగిపొర్లుతున్న గాజువాగు

కొత్తగూడ : కొత్తగూడ మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నర్సంపేట – కొత్తగూడ ప్రధాన రహదారిపై ఉన్న గాజువాగు పొంగిపొర్లుతున్నది. దీంతో వాగు సమీపంలోని ప్రధాన రహదారిపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

బయ్యారం, సెప్టెంబర్ 26: నల్గొండ జిల్లాలో ఓ ఎంపీపీవో, ఇద్దరు సెక్రటరీలపై కలెక్టర్ చర్యలకు నిరసనగా సెక్రటరీల సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో దైవాదీనం, ఎంపీవో చంద్రమోహన్, సెక్రటరీల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, ఏఈ శ్రీజ, సెక్రటరీలు మోతీలాల్, రాంబాబు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన సెక్రటరీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

విద్యార్థినులు చదువులో రాణించాలి

జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత

తొర్రూరు, సెప్టెంబర్ 26: విద్యార్థినులు చదువులో రాణించాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత అన్నారు. డివిజన్ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిగత శుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వసతి గృహాన్ని, వంట గదులను పరిశీలించారు. పాఠశాల ప్రత్యేకాధికారి శైలజ విద్యార్థినులకు అందిస్తున్న భోజన, ఇతర సదుపాయాల గురించి వివరించారు.

పాఠశాలలో స్టాక్‌రూంను పరిశీలిస్తున్న జడ్జి సరిత

VAAGDEVI PHARMACY COLLEGE
BOLLIKUNTA, WARANGAL - 506005
(AUTONOMOUS)
(Approved by PCI, Affiliated to JNTU, Hyderabad)
Mobile No. 7799096969 & 8886536969

NOTIFICATION FOR
B.PHARMACY, M.PHARMACY & PHARM.D.
B-CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2024-25

Applications are invited from eligible candidate for the following courses under category B seats for the academic year 2024-25.

Courses Offered		College Code
B.Pharmacy	M.Pharm Pharmaceutical Analysis	VGPC
Pharm D.	M.Pharm Regulatory Affairs	
M.Pharm Pharmaceutics	M.Pharm Pharmacology	

Applications can be obtained from the college on all working days between 10 AM to 5 PM Filled in applications shall be submitted on or before 05-10-2024. Admissions will be made as per the guidelines issued by the Government of Telangana & JNTUH from time to time.

Sd/- Ch. Devender Reddy
Secretary & Correspondent
Date : 26-09-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

డోర్నకల్, సెప్టెంబర్ 26 : డోర్నకల్ మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ రాజాసుధపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుపై రీజినల్ లెవల్ కో ఆర్డినేటర్ (ఆర్ఎల్‌సీ)రమేశ్ ఖడ్గర్ సమగ్ర విచారణ జరిపారు. గురువారం ఆమెను మహబూబాబాద్ మైనార్టీ కళాశాలకు బదిలీ చేశారు. మహబూబాబాద్ మైనార్టీ కళాశాలలో పర్మినెంట్ పోస్టు ఉండగా, డిప్యుటేషన్‌పై డోర్నకల్ మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇంతకాలం పనిచేశారు. ప్రిన్సిపాల్ మార్చాలని ఈ నెల 24 కళాశాల ఆవరణలో విద్యార్థులు ఆందోళన చేశారు.

30న చలో ఉస్మానియా

తొర్రూరు, సెప్టెంబర్ 26: ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 30న నిర్వహించే పీడీఎస్‌యూ 50వ ఆవిర్భావ వేడుకల్లో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డివిజన్ అధ్యక్షుడు గుగులోత్ నందీశ్వర్ కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో చలో ఉస్మానియా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా రామ్‌చరణ్, నరేందర్, సురేశ్, వెంకన్న, మహేందర్, చిరంజీవి, నవీన్, అఖిల పాల్గొన్నారు.

30న జాబ్ మేళా

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : భారత్ ఫైనాన్సియల్ ఇన్‌క్లుజన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నేడు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోన్ ఆఫీసర్‌కు బైక్ లైసెన్స్ ఉన్నవారు అర్హులని, 18 నుంచి 28 సంవత్సరాలోపు వయసు ఉన్న అభ్యర్థులు హాజరు కావాలన్నారు. మరింత సమాచారం కోసం జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నర్సింహులపేట : మండల కేంద్రంలో బతుకమ్మ విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూపాల్‌నాయక్ ఆదేశాల మేరకు మండల ఇన్‌చార్జి గణేశ్ భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని గంగయ్యకుంట వద్ద సుమారు రూ. లక్షతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి పండుగ నాటికి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ విగ్రమ కమిటీ బాధ్యుడు అభిన య్, నరేశ్, చంద్రం పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి

కొత్తగూడ : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునేందుకు ఎన్నికల మ్యానిఫెస్టోను అమలుచేయాలని ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు ఆగబోయిన రవి, తోటకూరి మధు, నవీన్ కోరారు. గురువారం కొత్తగూడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధబోయిన జీవన్, కుంజ నర్సింగారావు, లక్ష్మీనారాయణ, యాదగిరి, మురళి, రూప్లా నాయక్ పాల్గొన్నారు.

బలపాలలో దొంగతనం

6 తులాల బంగారం, 26 తులాల వెండి, రూ.25వేల నగదు అపహరణ

కురవి, సెప్టెంబర్ 26 : తాళం వేసి ఉన్న ఇండ్లనే దొంగలు టార్గెట్ చేస్తున్నారు. కురవి మండలం బలపాలలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇంట్లో బుధవారం రాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. కురవి ఎస్సై సతీశ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన పిట్టల మోహన్‌రావు గ్రామ శివారులో మిరప నర్సరీ పెంచుతున్నాడు. ప్రతి రోజూ ఇంట్లో మోహన్‌రావు తల్లిని ఉంచి, తన భార్యతో కలిసి నర్సరీలో నిద్రించేవాడు. కాని తన తల్లి ఊరికి పోవడంతో రోజుమాదిరిగానే ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి నర్సరీలో నిద్రించారు. తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూసే సరికి తాళం తెరిచి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 6 తులాల బంగారం, 26 తులాల వెండి, రూ.25వేల నగదును ఎత్తుకెళ్లారు. వేలిముద్రలు దొరకకుండా తాళాన్ని కూడా దొంగలు తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న కురవి ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రావిరాల బాధితులకు వంటపాత్రల పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 26 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలోని రావిరాల 65 వరద కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్ ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం గురువారం వంటపాత్రలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి, మండల అధ్యక్షుడు జహుర్‌పాష, శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రావు, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, మురళి, హుస్సేన్ పాల్గొన్నారు.

వంట పాత్రలు అందజేస్తున్న రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

విద్యుత్ షాక్‌తో 10 గొర్రెలు మృతి

మరిపెడ, సెప్టెంబర్ 26 : తెగిపడిన విద్యుత్ తీగ తగిలి 10గొర్రెలు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని గాలివారిగూడెంలో జరిగింది. కుటుంబ సభ్యులు స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాజుల నర్సయ్య మనవడు వెంకటేశ్ తమ గొర్రెలను మేతకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలో రహదారిపై తెగి పడి ఉన్న11కేవీ విద్యుత్ వైర్ తగిలి 10 జీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. వర్షం పడి నేల తడిగా ఉండడంతో సమీపంలోనే ఉన్న వెంకటేశ్ షాక్‌కు గురయ్యాడు. స్థానికులు గుర్తించి వెంకటేశ్‌ను దవాఖానకు తరలించారు. మృతిచెందిన జీవాల విలువ సుమారు రూ.లక్షన్నర ఉంటుందని, గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

పెండింగ్ బిల్లులు విడుదల

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ ఈఎంఐలు, సీసీ చార్జీలు, గ్రామ పంచాయతీల సిబ్బందికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ విడుదల చేశారు. జిల్లాలో 482 జీపీలకు గాను రూ.5,37,24,129లు విడుదలయ్యాయి.

కార్యదర్శుల నిరసన

మరిపెడ : మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణలో గురువారం ఆయా గ్రామాల కార్యదర్శులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నరేశ్, మండల బాధ్యులు రామోజీ, సుమలత, దశరథ్, అశోక్, శ్రీను, సరిత పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : మానుకోట ఆర్టీసీ డిపోలో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తామని డిపో మేనేజర్ శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని, ప్రజలు 8500324880 నంబరులో సంప్రదించాలన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కాలర్ షిప్‌ల విడుదల కోసం నేడు నిర్వహించనున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, మహేశ్, ప్రణయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : 317జీవో రద్దు కోసం అన్ని ఉద్యోగ సంఘాలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 317జీవో ఉపాధ్యాయ ఉద్యోగులకు శాపంగా మారిందన్నారు. ఈ జీవో పై వేసిన కమిటీ కాలయాపన చేస్తుందన్నారు. జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

గ్యాస్ డెలివరీకి ఓటీపీ చెప్పాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు గ్యాస్ డెలివరీ సమయంలో ఓటీపీ చెప్పాలని గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ బోనగిరి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డెలివరీ సమయంలోనే గ్యాస్ లీక్ ఉందా లేదా.. అని చెక్ చేసుకున్న తర్వాతనే సిలిండర్ తీసుకోవాలన్నారు. హెచ్‌సీఎల్ అధికారుల ఆదేశాల మేరకు ఈ కేవైసీ, సేఫ్టీ క్లినిక్, భద్రతా తనిఖీలు కూడా సిబ్బంది చేస్తారని, ఇందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : గాంధీజీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సామాజికవేత్త సింగు రమేశ్ అన్నారు. గురువారం పట్టణంలో గాంధీ సూక్తులు, కస్తూర్బా గాం ధీ వయోజన విద్య, సాహిత్య ప్రచురణలను సత్యసాయి సేవా సమితి, ప్రముఖులకు పంచి పెట్టారు. గాంధీజీ 154వ జయంతిని పురస్కరించుకొని ఈ సాహిత్య పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాలు కావాల్సిన వారు 9440776821 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

తొర్రూరు : అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తొర్రూరు తహసీల్దార్ గడీల శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మడిపల్లి, కాచికల్లు మధ్యలోని ఆకేరు వాగు దగ్గర తనిఖీలు నిర్వహించిన ఒక ట్రాక్టర్ సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేయడంతోపాటు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 26 : మండలంలోని మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పెరుమాండ్ల రమేశ్–స్వాతి దంపతులు తమ కుమారుడు అశ్రిత పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు టై, బెల్టులు, 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జేమంగతాయి, లయన్స్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి వాణి, ఎఫ్‌డబ్ల్యూసీ కో ఆర్డినేటర్ శారద, నాగవాణి, లయన్స్ సభ్యులు రజిని, ఉమాదేవి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు శశికుమార్, చాంద్, స్వామి, కరుణాకర్, మధుకర్, జనిత, రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కేసముద్రం, సెప్టెంబర్ 26 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన ఘటన గురువారం మండలంలో జరిగింది. ఎస్సై మురళీధర్‌రాజ్ కథనం ప్రకారం.. కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన పుచ్చకాయల సంపత్‌రెడ్డి (33) ఈ నెల 25న సాయంత్రం తాగిన మైకంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో నడుచుకుంటూ వెళ్తూ కిందపడిపోవడంతో తలకు గాయాలయ్యాయి. స్థానికులు మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పేదలకు అండగా సీపీఎం..

డోర్నకల్, సెప్టెంబర్ 26 : సీపీఎం పార్టీ పేదలకు అండగా నిలుస్తుందని మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం గొల్లచర్ల గ్రామంలో సైదులు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ మహాసభలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. అనంతరం గొల్లచర్ల గ్రామ కార్యదర్శిగా వోదేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు బొమ్మన అశోక్, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం పాల్గొన్నారు.

'కావాలనే తప్పుడు ఆరోపణలు'

కేసముద్రం : రాజకీయంగా ఎదుర్కోలేక తనపై కావాలనే కొంతమంది పనిగట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తున్నారని పెద్దమోరితండా మాజీ సర్పంచ్ హుస్సేన్‌నాయక్ గురువారం తెలిపారు. గ్రామంలో తనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొంతమంది ఫ్లెక్సీలు ఏర్పాటు చేయిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం దళితబంధు పథకానికి ఇద్దరిని అర్హులుగా గుర్తించిందన్నారు. కొందరు తప్పుడు ఆరోపణలు చేసి మానసికంగా ఇబ్బందిపెడుతున్నారని అన్నారు.

మండల స్థాయి క్విజ్ పోటీలు

కొత్తగూడ, సెప్టెంబర్ 26 : గాంధీ జయంతిని పురస్కరించుకొని కొత్తగూడ ప్రభుత్వ గిరిజన మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రేగా పాపయ్య ఏటా నిర్వహించే మండల స్థాయి క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. కళాశాల విభాగంలో మొదటి బహుమతి జయంత్‌కుమార్, రెండో బహుమతి సాయి కుమార్, హైస్కూల్ స్థాయిలో మొదటి బహుమతి అక్షయ్ (పదో తరగతి) పొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్, రెండో బహుమతి అజయ్ కొత్తగూడ స్పోర్ట్స్ పాఠశాల, మూడో బహుమతి జోత్స్న కొత్తగూడ, నాల్గో బహుమతి విశ్వతేజకు మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సారయ్య, కళాశాల అధ్యాపకులు అరుణ్, ప్రభాస్, రాజమ్మ, వీరస్వామి పాల్గొన్నారు.

ఫార్మసిస్టులకు సన్మానం

తొర్రూరు : ఫార్మసిస్టు డేను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షుడు చిదిరాల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఫార్మసిస్టులను సన్మానించారు. కొనే ప్రభాకర్, దామెర సరేశ్, శ్రీదేవి, కుమారస్వామి, వేణుగోపాల్, రవీందర్‌రెడ్డి, రమేశ్, నాల్ల చందు, పరమేశ్వర్ సేవలను గర్తించి లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మాంచారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి తమ్మి రమేశ్, కోశాధికారి శంకర్, వింజమూరి సుధాకర్ పాల్గొన్నారు.

కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకం

మహబూబాబాద్ రూరల్ : దొంగతనాల, నేరాల కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జిల్లా గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు పాల్గొన్నారు.

ఒకరిపై హత్యాయత్నం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : ఒకరిపై హత్యాయత్నం జరిగిన ఘటన పట్టణంలో గురువారం జరిగింది. టౌన్ సీఐ కథనం ప్రకారం.. జమాండ్లపల్లి గ్రామానికి చెందిన పోలేపంగు ఎల్లయ్య రెండు నెలల క్రితం తన బాబాయి కొడుకు మహేశ్‌పై పట్టణంలో హత్యయత్నానికి పాల్పడ్డాడు. మహేశ్ ఫిర్యాదు మేరకు అప్పుడు కేసు నమోదు చేసిన గురువారం ఎల్లయ్యను రిమాండ్‌కు తరలించారు.